

జూలై 21 గురు పూర్ణిమ

# గురువాణి

సంపుటి 2 సంచిక 10

జూలై, 2024

ప్రవచనం

## వారాహీ దేవత, గురు దేవుల ప్రాముఖ్యత

సాధకుల అనుభవాలు

## పంచదశి తో పరివర్తనం

## ప్రశ్నలు - సమాధానములు

నాలోనే ఉన్న అమ్మను విగ్రహంలో ఊహించుకుని ఎందుకు పూజ చేయాలి ?

## శ్రీవిద్యా సాధన

నిత్య సంధ్యా వందనం

## నివారణోపాయములు

ఎముకలకు సంబంధించిన బాధల నుండి విముక్తి

## శ్రీవిద్యా మందిరాలు

ఔషధ లలితా త్రిపుర సుందరీ ఆలయం



# శ్రీ సుబ్రహ్మణ్య ధ్యాన శ్లోకం

ధ్యాయేత్షణ్ముఖమిందుకోటిసదృశం రత్నప్రభాశోభితం
బాలార్కద్యుతిషట్కిరీటవిలసత్కేయూరహారాన్వితమ్ ।
కర్ణాలంబితకుండలప్రవిలసద్గండస్థలాశోభితం
కాంచీకంకణకింకిణీరవయుతం శృంగారసారోదయమ్ ॥

ధ్యాయేదీప్సితసిద్ధిదం శివసుతం శ్రీద్వాదశాక్షం గుహం
ఖేటం కుక్కుటమంకుశం చ వరదం పాశం ధనుశ్చక్రకమ్ ।
వజ్రం శక్తిమసిం చ శూలమభయం దోర్భిర్ధృతం షణ్ముఖం
దేవం చిత్రమయూరవాహనగతం చిత్రాంబరాలంకృతమ్ ॥

గురువాణి

## విషయ సూచిక

**గురువాణి**
**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి-2 | సంచిక-10 | జూలై 2024

**గురువాణి**
**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**
శ్రీవిద్యా జ్ఞానపీఠం (Srividya Learning Centre)
వారిచే తయారుచేయబడినది.

ఈ పత్రికలోని చిత్రములు అంతర్జాలము (Internet)
నుండి డౌన్ లోడ్ చేయబడినవి.

**గురువాణి**
**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**
అందరికీ షేర్ చేయడం,
యూట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్
పేజిలలో చేరడం ద్వారా పీఠం యొక్క
కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

©

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
(సౌందర్య లహరి యొక్క ఒక విభాగము)
#27&28 Chairman Rajamanikyam Street,
Karthinagar, Near new railway station,
KANCHIPURAM 2, Tamil Nadu - 631502, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org

Follow on | Subscribe

Subscribe Newsletter


| ఈ సంచికలో | పేజీ |
|---|---|
| కవర్ పేజీ చిత్రము<br>శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య | 01 |
| ధ్యానం<br>శ్రీ సుబ్రహ్మణ్య ధ్యాన శ్లోకం | 02 |
| గురువాణి లేదా ప్రవచనం<br>వారాహీ దేవత, గురు దేవుల ప్రాముఖ్యత | 04 |
| ఖడ్గమాల<br>12 వ భాగం<br>(నిత్యా దేవతలు) | 05 |
| శ్రీ విద్యా జ్ఞానపీఠము సమాచారం | 09 |
| సాధన<br>నిత్య సంధ్యా వందనం | 12 |
| శ్రీవిద్యా మందిరములు<br>ఔషధ లలితా త్రిపుర సుందరీ ఆలయం | 18 |
| నివారణోపాయములు<br>ఎముకలకు సంబంధించిన<br>బాధల నుండి విముక్తి | 21 |
| ప్రశ్నలు – సమాధానములు<br>నాలోనే ఉన్న అమ్మను విగ్రహంలో<br>ఊహించుకుని ఎందుకు పూజ చేయాలి ? | 22 |
| సాధకుల అనుభవాలు<br>1) ఆవంచ కళావతి, చిన్మయి<br>2) కిరణ్మయి చుండూరు | 23 |
| బాలల విభాగము<br>తెనాలి రామకృష్ణ –<br>గాడిదకు నమస్కారం | 27 |
| నెలలో వచ్చే పండుగలు | 30 |
| రాబోయే కార్యక్రమాలు | 31 |
| శ్రీవిద్యా తరగతులు | 32 |
| చిత్ర మాలిక | 33 |
| చివరి పేజీ చిత్రము<br>ఆణిముత్యాలు | 36 |

గురువాణి

ప్రవచనం

# వారాహీ దేవత, గురు దేవుల ప్రాముఖ్యత

ఈ జూలై మాసంలో రెండు ముఖ్యమైన పండుగలు రాబోతున్నాయి. ఇవి రెండూ, ప్రత్యేకించి మన జీవన శైలి మీద ప్రభావం చూపించే దేవతలకు సంబంధించిన పండుగలు.

**1. వారాహీ నవరాత్రులు**

**2. గురు పూర్ణిమ మహోత్సవం**

వారాహీ నవరాత్రులు :

ముఖ్యమైన దేవతలు అంటే గణపతి, రాజశ్యామల, వారాహి, దుర్గ మొదలైన వారికి తొమ్మిది రోజుల తీవ్ర ఉపాసన ప్రతి సంవత్సరము ఉపాసకులు చేసుకొనడం ముఖ్యం. ఇందులో వారాహీ అమ్మవారు ఆజ్ఞా చక్రమునకు సంబంధించిన దేవత. ఆమె మనలోని దుష్ట ప్రభావాలను అదుపులో పెట్టి, వాక్కును నియంత్రించి, బయట ఉన్న చెడు నుండి మనలను రక్షించుకునే శక్తినిచ్చి, ఇలా పలువిధాలుగా మనలను సంరక్షిస్తూ ఉంటుంది. శబ్ద పరంగా చూస్తే, “వ” కారము అభయాన్ని సూచించే శబ్దము. “రాహ్” అంటే చీకటి. మనము అజ్ఞానములో కొట్టుమిట్టాడుతూ ఉన్నప్పుడు అభయమిచ్చి, సరిచేసే గొప్ప ఉపాసనయే వారాహీ దేవత ఉపాసన.

ఈ దేవత లక్ష్మీదేవి యొక్క మరొక అవతారం. కొంత మంది “ఈవిడ ఉగ్ర దేవత” అని, “ఈమెను పూజించడం చాలా ప్రమాదంతో కూడిన పని” అని చెబుతూ ఉంటారు. కానీ చాలా అసంపూర్ణమైన భావ ప్రకటన. మనలో మనకు తెలియకుండానే దాగిఉన్న మలినాలను తన కొమ్ము ద్వారా పైకి తీసి, మనలను శుద్ధ పరచే లక్ష్మీ దేవీ యొక్క మరొక స్వరూపమే వారాహి.

లలితా సహస్రనామంలో “విశుక్ర ప్రాణ హరణ వారాహీ వీర్య నందితా” అని చెప్పబడింది. విశుక్రుడు చైతన్య రహిత స్థితికి ప్రతీక. జ్ఞానము లేని వారు చైతన్యము లేని నిర్జీవులతో సమానమే. అటువంటి చైతన్య రహిత స్థితిని మనలో దునుమాడి, ఉద్ధరించే దేవత వారాహి.

ప్రత్యేకించి, ఆషాఢ శుద్ధ పాడ్యమి (అనగా ఈ సంవత్సరం జులై 6) నుండి ఆషాఢ శుద్ధ నవమి (జులై 14 వరకు) ఈ దేవత యొక్క శక్తి అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది ఈ రోజులలో వారాహీ దేవత నిత్య పూజ, జపము, తర్పణము, హోమము, యంత్రపూజ, ఎవరి శక్త్యానుసారము వారు చేయగలిగితే, అద్భుతమైన ఫలితాలను సాధించగలుగుతారు.

వారాహీ దేవతలలో స్వప్న వారాహి, ధూమ్ర వారాహి, కిరాత వారాహి, స్మశాన వారాహి, బృహత్ వారాహి అని అనేక రకముల మంత్ర భేదములు ఉన్నవి. వీటిల్లో గురువు ద్వారా దీక్ష పొంది, బృహత్ వారాహి కానీ, లఘు వారాహీ కానీ రాబోయే నవరాత్రులలో ఉపాసన చేస్తే చాలా మంచి ప్రభావం ఉంటుంది.

మాంసమునకు ప్రతీకగా మాషాపూపములు(గారెలు), దానిమ్మ గింజలు, చిత్రాన్నము వంటి నైవేద్యములతో ఆ వారాహీ శక్తిని తృప్తి పరచాలి. ఒకవేళ, ఈ నైవేద్యములు తయారుచేయడానికి ఇంటి పరిస్థితులు అనుకూలించకపోతే, శుచి, శుభ్రత పాటించి చేసే వారి దగ్గర నుండి వాటిని పొంది, నివేదన చేయవచ్చును. కాకపోతే, వాటిలో ఉన్న ఇతర శక్తుల ప్రభావం పోగొట్టడానికి, తప్పనిసరిగా నేతితో అభికరించాలి.

యథాశక్తి సువాసినీ పూజ ఈ నవరాత్రులలో చేయడం ఎంతైనా ఉత్తమం.

గురు పూర్ణిమ :

మనకు జన్మనిచ్చినది తలిదండ్రులైతే, విశేష జ్ఞానముతో మరొక జన్మనిచ్చింది గురువే అని అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. రాబోయే ఆషాఢ పూర్ణిమ నాడు, మనకు దీక్షనిచ్చిన గురువుతో పాటు, పరమ గురువు, పరమేష్ఠి గురువులను స్మరించుకోవడం ప్రతి ఉపాసకుని యొక్క కర్తవ్యం. ఆ రోజు, ప్రపంచంలో మనం ఎక్కడ ఉన్నా గురు సాన్నిధ్యాన్ని చేరి, భక్తి ప్రపత్తులతో గురువును పూజించి, యథాశక్తి మన కృతజ్ఞతాభివందనాలను సమర్పించాలి.

**వందే గురు పదద్వంద్వం, అవాఙ్మానస గోచరం,**

**రక్త శుక్ల ప్రభా మిశ్రం, అతర్క్యం త్రైపురం మహః**

అన్న శ్లోకం యొక్క భావం ప్రకారం, గురు పాదుకల శక్తి ఇదమిత్థంగా ఇది అని చెప్పగలిగిన వారు మూడు లోకాలలోనూ లేరు. తర్కానికి లొంగనిది, మనసుకు వాక్కుకు అతీతమైనది, గురుపదం.

- గురుమండల పూజ
- గురు అష్టోత్తర నామాలతో కూడిన షోడశోపచార పూజ
- గురు మంత్రంతో హోమం
- గురు చరిత్ర పారాయణం
- గురుగీత పారాయణం
- దత్తాత్రేయ, దక్షిణామూర్తుల పూజ
- యథాశక్తి గురుసేవ
- గురువాక్య పాలన

ఇలా ఏదో ఒక విధంగా గురువును సేవించాలి. ఎందుకంటే, గమ్యం లేనటువంటి, ఈ పాంచ భౌతిక జీవనంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచి, దారి చూపించి, మన జీవితాలకు ఒక విలువను ప్రసాదించేవారే గురువు. శివ శబ్దం లోని ఇకారమే గురువు. ఆ ఇకారం తీసేస్తే మిగిలేది శవం. అందుచేత, రాబోయే గురుపూర్ణిమ నాడు, గురువు దగ్గర నుండి దీక్ష పొందిన ప్రతి ఒక్కరూ వారి గురువులను దర్శించి, సేవించి, తరింతురు గాక!



గురువాణి

# శ్రీ దేవీ ఖడ్గమాల

(భాగము - 12)



ఇప్పటి నుండి మనం నిత్యా దేవతలతో అనుసంధానం అవుతాము.

**నిత్యా దేవతలు:**



1. కామేశ్వరి
2. భగమాలినీ
3. నిత్యక్లిన్నె
4. భేరుండే
5. వహ్నివాసిని
6. మహావజ్రేశ్వరి
7. శివదూతీ
8. త్వరితే
9. కులసుందరి
10. నిత్యే
11. నీలపతాకే
12. విజయే
13. సర్వమంగళే
14. జ్వాలామాలిని
15. చిత్రే
16. మహానిత్యై

ప్రతి నిత్యా దేవత కూడా చంద్ర గమనచక్రంలో ఒక తిథితో అనుసంధానించబడి ఉంటారు. మళ్ళీ ప్రతి నిత్యా దేవత పంచదశి మంత్రంలోని ఒక్కొక్క అక్షరానికి అనుసంధానించబడి ఉంటారు.

**1. కామేశ్వరీ**

ప్రథమ తిథితో అనుసంధానించబడి ఉంటుంది మరియు ఈ దేవత 'క' తో అనుసంధానించబడింది.

ప్రథమ తిథికి దేవత కామేశ్వరి. ఈ తిథి నాడు పఠించవలసిన మంత్రమును గురువు వద్ద మంత్రదీక్ష తీసుకుని మాత్రమే చేయవలెను. అందుకు అవకాశం లేనప్పుడు

**"ఐం హ్రీం శ్రీం కామేశ్వరి దేవతాయై నమః పాహిమాం రక్షమాం"**

అన్న మంత్రం పఠించవచ్చును.

మనం చేయవలసిందల్లా రోజు ప్రారంభంలో ఆ తిథి దేవత కోసం ఆ దేవతా మంత్రాన్ని 108 సార్లు పఠించడం. అప్పుడు ఆ రోజు కామేశ్వరి ద్వారా రక్షించబడుతుందని మనం గ్రహిస్తాము. ఇంతకీ, ఈ కామేశ్వరి ఏం చేస్తోంది అంటే – కామః + ఈశ్వరి అంటే కోరికలను ఆమె నియంత్రిస్తూ ఉంటుంది. మనమందరం మనుషులం. మనకు కోరికలు ఉంటాయి, మనకు ఉండే ఈ కోరికలను కామేశ్వరి దేవత అదుపులో ఉంచుతుంది. లోకానికి ఉపయోగ పడే కోరికలను మనకి ఇస్తుంది.

**2. భగమాలినీ**

రెండవ తిథికి దేవత భగమాలిని.ఈ తిథి నాడు పఠించవలసిన మంత్రం బయటకు చెప్పటానికి గురువుల అనుమతి కావాలి,

కాబట్టి ఇక్కడ మంత్రం చెప్పడం లేదు. భగమాలిని - భగ అంటే సూర్యుడు అని ఒక అర్థం వస్తుంది. ఆమె సూర్యులను మాలగా చేసుకుని ధరించి ఉంది. అంటే, సూర్యుడిని ఇక్కడ గ్రహంగా చూడకూడదు, అనేక సూర్యుల యొక్క చైతన్య శక్తిని ధరించి ఉంది. కాబట్టి, మనకు కోరికలు లేనప్పుడు లేదా మన కోరికలు విశ్వంలో విలీనమైనప్పుడు మనకు బలం కలుగుతుంది. అందరూ బలంగా ఉన్నారు. కానీ సంసారం బంధం, కోరికల బంధం మొదలైన బంధాల వల్ల మనం బలహీనులమైపోతున్నాం.

"విశృంఖలా వివిక్తస్థా వీరమాతా వియత్ప్రసూ" అని లలితా సహస్రనామంలో ఉంది. ఆ తల్లి వీరమాతను ప్రార్థిస్తే ఆమె వచ్చి మన చేతులకు బంధాల సంకెళ్లు తీసివేస్తుంది అని అర్థం. మన చేతులు సంసారంతో ముడిపడి ఉన్నాయి. సంసారం ఉండాలే కానీ పూర్తిగా అందులోనే మునిగిపోయి ఉండకూడదు. మనకు ప్రజల పట్ల మక్కువ ఎక్కువ. మనం విషయాలపై చాలా మక్కువ పెంచుకుంటాము. "కోటిసూర్యసమప్రభ". దీనికి అర్థం భగమాలిని అంటే కోటి సూర్యుల వంటి జ్ఞాన చైతన్య శక్తి. సూర్యని యొక్క ఈ తత్వాన్ని మనం అర్థం చేసుకున్నప్పుడు మనం బలమైన వ్యక్తిగా మారతాము.

**"ఐం హ్రీం శ్రీం భగమాలినీ దేవతాయై నమః పాహిమాం రక్షమాం"**

### 3. నిత్యక్లిన్నా

మూడవ తిథికి దేవత నిత్యక్లిన్నా. మనకు బలం, జ్ఞానం ఉన్నప్పుడు మనం పరిస్థితులకు అనుగుణంగా మారడం ఉంటుంది. అందుకే మనం ఎప్పుడూ నీరులా ఉండండి అని చెబుతాము. నీటిని చిన్న గ్లాసులో ఉంచినా లేదా పెద్ద పాత్రలో ఉంచినా ఆయా పరిస్థితి బట్టి నీరు వ్యాప్తి చెందుతుంది. ఇక్కడ పరిస్థితిని అంగీకరించడాన్ని "క్లిన్నే" అంటున్నాం. "నేను అన్నింటికీ సిద్ధమే" అనేది శాంతికి ఉత్తమ మంత్రం. ఎవరైనా మనల్ని బాధపెడితే, మనం డబ్బును పోగొట్టుకుంటే, ఎవరైనా మనల్ని మోసం చేస్తే "పర్వాలేదు"(ఇట్స్ ఓకే) అని ఆ పరిస్థితిని అంగీకరించగలగాలి. ఆ అంగీకారం నీటి యొక్క గుణములలో ఒకటి. నీరు మనకు చాలా జ్ఞానాన్ని ఇస్తుంది, నీరు సర్వవ్యాప్తి చెందుతుంది, భూమిపై మూడు వంతులు నీటితో కప్పబడి ఉంది, నాల్గవ వంతు మాత్రమే నేల. "నిత్యక్లిన్నానిరుపమా నిర్వాణ సుఖదాయిని"అని లలితా సహస్రనామంలో ఉంది. ఇక్కడ నిత్యక్లిన్నా అంటే ఎప్పటికీ ప్రవహిస్తోంది( మన అంతఃకరణ ప్రవహిస్తోంది) అని అర్థం. మన అంతఃకరణ ప్రవహిస్తున్నప్పుడు మనం కర్మ నుండి విముక్తి పొందుతాము. కాబట్టి కర్మలు ఉండవు లేదా తగ్గిపోతాయి. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, స్త్రీలకు ఋతు సమస్యల పరిష్కారానికి నిత్యక్లిన్నా దేవతా మంత్రం చాలా మంచిది. కాబట్టి, ఎవరికైనా ఆ సమస్య ఉంటే, వారు చెప్పవలసిందల్లా -

**"ఐం హ్రీం క్లీం నిత్యక్లిన్నా దేవతాయై నమః పాహిమాం రక్షమాం"**



లలితాసహస్రనామం మరియు ఖడ్గమాల రెండూ మంత్రాలతో నిండి ఉన్నాయి. కాబట్టి, నిత్యక్లిన్నా మూడవ తిథినాడు వస్తుంది మరియు ఆమె మన అంతఃకరణను ప్రవహింపజేస్తుంది, దీని వలన మనం ఎటువంటి పరిస్థితినైనా అంగీకరించి ఆ పరిస్థితికి అనుకూలంగా మారగలము. మనం పిల్లలతో ఉన్నప్పుడు, మనం పిల్లవాడిగా ఉండాలి. మనం జ్ఞానం ఉన్న వ్యక్తితో ఉన్నప్పుడు, జ్ఞానిగా మన పాత్రను సరిగ్గా పోషించాలి.

గురువాణి

సమాచారము



# కాంచీపురం శ్రీవిద్యా జ్ఞాన పీఠం అప్‌డేట్

**కాంచీపురం లో మన పీఠస్థలంలో మట్టి నమూనాల సేకరణ పూర్తిఅయింది,**

**పరీక్ష ఫలితాలు తెలిసాక భవన నిర్మాణ వివరాలు నిర్ణయించబడతాయి,**

**తదనంతరం పనులు ఒక్కొక్కటిగా ప్రారంభిస్తాము.**

మొదటి దశలో అమ్మవారి పీఠము, యజ్ఞశాల, రెండు కాటేజ్ లు, 75 అపార్ట్మెంట్ లు, వాటర్ టాంక్ లు, ట్రాన్స్ ఫార్మర్ లు, రోడ్లు, డ్రైనేజి పనులు, వంటగదులు, డైనింగ్ హాలు, పనివారికి వసతి గృహములు, స్టోరేజ్ గదులు వగైరాలు నిర్మించబడతాయి. రెండవ దశలో గోశాల, పుష్కరిణి, మిగిలిన కాటేజ్ లు, మరొక 75 అపార్ట్ మెంట్ లు, ఔషధవనం ఉంటాయి. మూడవ దశలో మిగిలిన అన్ని పనులు, పూర్తి చేయబడతాయి.

**ముఖ్యమైన పనులు:**

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) ప్రాజెక్ట్ నివేదికలు:** కార్పొరేట్ దాతలకు అందించే సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను సిద్ధం చేయబడ్డాయి. ఈ నివేదికలు మన ప్రాజెక్ట్‌ల స్వభావం మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత సూత్రాలకు అనుగుణంగా ఎలా ఉంటాయి అనే వివరాలను వివరిస్తాయి. ఈ ప్రక్రియలో, మనకు సాయం చేయడానికి ఒకరిద్దరు దాతలను(కంపెనీలు) గుర్తించాము. ఆ కంపెనీల పెద్దలను సంప్రదించడం జరుగుతున్నది.

**CSR నిధులను పొందడంలో మనకు సహాయం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని సంప్రదించి, మాకు తెలుపవలసినదిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.**



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠనిర్మాణమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది.**

ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ **శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ** గారిచే ఒక **శ్రీ విద్యా జ్ఞాన పీఠము** నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన **రాజరాజేశ్వరి, సదాశివునిమీద** ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో **రాజశ్యామల, వారాహి** దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు. అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి. నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడజూలై కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము. వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోథికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.

ఆసక్తి గలవారు **+91 8088256632** నంబరునకు వాట్సాప్ సందేశం పంపగలరు.



దాతలు దిగువ ఇవ్వ బడిన **QR code** ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును.

మరిన్ని వివరములకు **8088256632, 9951998444, 8861858899** లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు. డొనేషన్ ఇచ్చెడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము.

The donation may be paid to the following account FROM ANY BANK ACCOUNT IN INDIA ONLY along with writing the DONOR name in the transaction slip for easy tracking. ALSO PLEASE PROVIDE YOUR PAN NUMBER FOR AUDIT REQUIREMENT

**Sri Vidya Learning Centre**
**Axis bank, Madhapur, Hyderabad, India.**
**Current Account No.: 918020064708498**
**Swift Code: AXISINBB553,**
**IFSC Code: UTIB0000553**
**Dr Visalasree PLEASE MESSAGE**
**+918088256632**
**IF YOU HAVE ANY QUESTIONS**



# నిత్య సంధ్యా వందనం

**ప్రతి ఒక్కరూ (ఆడవారితో సహా) చేసుకోవాల్సిన సులభమైన సంధ్యావందనం విధానం. సంధ్యావందన ప్రక్రియలో సూర్యదేవుణ్ణి ఆరాధన చేసి తద్వారా గాయత్రీ ప్రణవ శక్తిని మనలోనికి ఆవాహనం చేసుకోవడం జరుగుతుంది.**

**ఇది కుల, జాతి లింగ విచక్షణ లేకుండా ప్రతిఒక్కరూ చేసుకోవాలసిన విధి. దురదృష్టవశాత్తూ ఇది ఒక పురుషులలో ఒక వర్ణం వారికి మాత్రమే బోధింపబడుతుంది. మన పూజ్య పరమగురువులు అమృతానంద నాథ సరస్వతుల ఆదేశ, ఆశయ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఈ జ్ఞానాన్ని తేవాలని సత్సంకల్పంతో సులభ పద్ధతులో దిగువ ఇవ్వబడినది.**

**దీనిని స్త్రీ పురుషులూ యావన్మంది సూర్యోదయ సమయంలో ప్రతిరోజూ ఆచరిస్తే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చును.**

**గమనిక :** దిగువన కొన్ని మంత్రములు **ఆకుపచ్చ రంగులో** ఇవ్వబడినవి. అక్కడ వీలున్నవారు ఆ మంత్రాన్ని చెప్పవచ్చును లేదా ప్రత్యామ్నాయంగా గాయత్రీ మంత్రాన్ని చెప్పవచ్చును. దీనికి సంబంధించిన ఆడియో ఫైల్ మన వెబ్సైట్ లో ( www.srimeru.org/pooja/ ) అప్లోడు చేయబడుతుంది గ్రహించగలరు.

### శరీర శుద్ధి

(ఈ క్రింది మంత్రం చదువుతూ శరీరంపై నీళ్ళు చల్లుకోవాలి.)

అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపివా ।
యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శ్శుచిః ॥
పుండరీకాక్ష ! పుండరీకాక్ష ! పుండరీకాక్షాయ నమః ।

### ఆచమనం

ఓం ఆచమ్య
ఓం కేశవాయ స్వాహా
ఓం నారాయణాయ స్వాహా
ఓం మాధవాయ స్వాహా
ఓం గోవిందాయ నమః
ఓం-విష్ణవే నమః
ఓం మధుసూదనాయ నమః (అని చెబుతూ పెదాలని నీటితో తుడవాలి)
ఓం త్రివిక్రమాయ నమః
ఓం-వామనాయ నమః (అని చెబుతూ శిరస్సుపై నీళ్ళు చల్లుకోవాలి)
ఓం శ్రీధరాయ నమః
ఓం హృషీకేశాయ నమః (ఎడమ చేతిపై నీళ్ళు చల్లుకోవాలి)
ఓం పద్మనాభాయ నమః (పెదాల మీద నీళ్ళు చల్లుకోవాలి)
ఓం దామోదరాయ నమః (శిరస్సుపై నీళ్ళు చల్లుకోవాలి)
ఓం సంకర్షణాయ నమః (బ్రొటనవేలితో చుబుకాన్ని తుడుచుకోవాలి)
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః (ముక్కుని నీటితో తుడుచుకోవాలి)



ఓం అనిరుద్ధాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం అధోక్షజాయ నమః
ఓం నారసింహాయ నమః (కళ్ళనీ చెవులనీ తకాలి)
ఓం అచ్యుతాయ నమః (నాభిని నీటితో తుడుచుకోవాలి)
ఓం జనార్ధనాయ నమః (హృదయాన్ని నీటితో తుడుచుకోవాలి)
ఓం ఉపేంద్రాయ నమః (శిరస్సుని కుడిచేతితో తాకాలి)
ఓం హరయే నమః
ఓం శ్రీకృష్ణాయ నమః (శిఖాస్థానాన్ని తాకాలి)
ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమో నమః

**భూతోచ్చాటన**



(అక్షతలను కుడిచేతిలో తీసుకొని ఈ క్రింది మంత్రాన్ని చదవాలి)

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యే తే భూమిభారకాః।

యే తేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

(అక్షతలపై ఊపిరి వదిలి వెనక్కి విసిరి వెయ్యాలి)

**ప్రాణాయామం**

(ఈ క్రింది మంత్రం తో ప్రాణాయామం చెయ్యాలి)

ఓం భూః । ఓం భువః । ఓగ్ం సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః । ఓగ్ం సత్యమ్ ।
ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥
ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూ-ర్భువ-స్సువరోమ్ ॥

**సంకల్పం**

మమోపాత్త, దురిత క్షయద్వారా, శ్రీ పరమేశ్వర ముద్దిస్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, , శ్రీమాన్ (మగవారైతే; ఆడవారైతే శ్రీమతి), ..... (పేరు చెప్పుకోవాలి).... గోత్రః (గోత్రం చెప్పుకోవాలి , తెలియకపోతే "పరశివ గోత్రం" అని చెప్పుకోవాలి), ... నామధేయః (పేరు చెప్పుకోవాలి,ఆడవారైతే "నామధేయవతీ" అని చెప్పుకోవాలి) ... గోత్రస్య, ... నామధేయోహంః ప్రాతః సంధ్యాం ఉపాసిష్యే ॥

**మార్జనం**

(ఈ క్రింది మంత్రం చదువుతూ శిరస్సుపై బొటనవేలితో నీళ్ళు చల్లుకోవాలి.)

ఓం ఆపోహిష్ఠా మయోభువః । తా న ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యో వః శివతమో రసః । తస్య భాజయతే హ నః । ఉశతీరివ మాతరః । తస్మా అరంగ మామ వః । యస్య క్షయాయ జిన్వథ । ఆపో జనయథా చ నః ।

**ప్రాతః కాల మంత్రాచమనం**



(కుడిచేతితో నీళ్ళు తీసుకొని క్రింది మంత్రాన్ని చదివి తాగాలి)

సూర్య శ్చ, మామన్యు శ్చ, మన్యుపతయ శ్చ, మన్యుకృతేభ్యః । పాపేభ్యో రక్షంతామ్ । యద్రాత్ర్యా పాప మకార్షమ్ । మనసా వాచా హస్తాభ్యామ్ । పద్భ్యా ముదరేణ శించా । రాత్రి స్తదవలుంపతు । యత్కించ దురితం మయి । ఇదమహం మా మమృత యో నౌ । సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా ॥

(మరలా ఇంకొక్కసారి ఆచమనం చేయాలి. ఆచమన మంత్రాలు పైన చూడవచ్చును)

**ద్వితీయ మార్జనం**

దధి క్రావ్ణ్ణో అకారిషమ్ । జిష్ణో రశ్వస్య వాజినః ।
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్ ॥

**పునః మార్జనం**

(ఇది అవకాశం ఉన్నవాళ్ళు చేసుకొనవచ్చును. శిరస్సుమీద బొటనవేలితో నీళ్ళనును చల్లుతూ కింది మంత్రాన్ని చదవాలి)

హిరణ్యవర్ణాశ్శుచయః పావకాః యా సుజాతః కశ్యపో యా స్వింద్రః । అగ్నింయా గర్భందధిరే విరూపా స్తాన ఆపశ్శగ్గ్ స్యోనా భవంతు । యా సాగ్ం రాజా వరుణో యాతి మధ్యే సత్యానృతే అవపశ్యం జనానామ్ । మధు శ్చుతశ్శుచయో యాః పావకా స్తాన ఆపశ్శగ్గ్ స్యోనా భవంతు । యాసాం దేవా దివి కృణ్వంతి భక్షంయా అంతరిక్షే బహుథా భవంతి । యాః పృథివీం పయసోందంతి శ్శుక్రాస్తాన ఆపశగ్గ్ స్యోనా భవంతు । యాః శివేన మా చక్షుషా పశ్యతాపశ్శివయా తను వోపస్పృశత త్వచ మ్మే । సర్వాగ్ం అగ్నీగ్ం రప్సుషదో హువే వో మయి వర్చో బల మోజో నిధత్త ॥

**పాపవిమోచనం**

(కుడిచేతిలో నీటిని వాసన చూసి ఎడమవైపుకు విడిచిపెట్టాలి.)

ద్రుపదా దివ ముంచతు । ద్రుపదా దివే న్ముముచానః ।
స్విన్న స్స్నాత్వీ మలా దివః

(మరలా ఆచమనం ప్రాణాయామం చెయ్యాలి. మంత్రాలు పైన చూడవచ్చును.)

**ప్రాతః కాలార్ఘ్య మంత్రం**

(ఈ క్రింది మంత్రాన్ని చదువుతూ కుడిచేతిలో నీటిని తీసుకొని తర్పణం చేయాలి.)
ఓం భూర్భువస్సువః ॥ తథ్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

(మరలా ఆచమనం ప్రాణాయామం చెయ్యాలి. మంత్రాలు పైన చూడవచ్చును.)

**కాలాతిక్రమణ ప్రాయశ్చిత్తం**

(ఈ క్రింది సంకల్పాన్ని చదవాలి)

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్ఠాయాం శుభతిథౌ మమోపాత్త దురిత క్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిస్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం కాలాతిక్రమ దోషపరిహారార్థం చతుర్థా అర్ఘ్యప్రదానం కరిష్యే ॥

(క్రింది మంత్రాన్ని చదువుతూ కుడిచేతిలో నీళ్ళు తీసుకొని మూడుసార్లు వదిలిపెట్టాలి.)

ఓం భూర్భువస్సువః ॥ తథ్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥ ఓం భూః । ఓం భువః । ఓగ్ం సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః । ఓగ్ం సత్యమ్ । ఓం తథ్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥ ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూ-ర్భువ-స్సువరోమ్ ॥

**సజల ప్రదక్షిణం**

(దోసిలితో నీళ్ళు తెసుకొని లేచి నిల్చొని ప్రదక్షిణం చేస్తూ నీటిని వలయాకారంలో క్రింది మంత్రం చదువుతూ నేలపైన వదలాలి.)
అసావాదిత్యో బ్రహ్మ ॥



(మరలా ఆచమనం ప్రాణాయామం చెయ్యాలి. మంత్రాలు పైన చూడవచ్చును)

**సంధ్యాంగ తర్పణం**

**ప్రాతఃకాల తర్పణం**

(క్రింది మంత్రాలు చదువుతూ నాలుగు సార్లు తర్పణం చెయ్యాలి.)
సంధ్యాం తర్పయామి, గాయత్రీం తర్పయామి, బ్రాహ్మీం తర్పయామి, నిమృజీం తర్పయామి ॥

**గాయత్రీ అవాహన**

దోసిలిని పట్టి క్రింది మంత్రం చెప్తూ గాయత్రీ శక్తిని మనలోనికి ఆహ్వానం చేసుకోవాలి.
ఓమిత్యేకాక్షరం బ్రహ్మ । అగ్నిర్దేవతా బ్రహ్మ ఇత్యార్షమ్ । గాయత్రం ఛందం పరమాత్మం సరూపమ్ । సాయుజ్యం-వినియోగమ్ ॥

ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మసంమితమ్ । గాయత్రీం ఛందసాం మాతేదం బ్రహ్మ జుషస్వ మే । యదహ్నాత్కురుతే పాపం తదహ్నాత్ప్రతిముచ్యతే । యద్రాత్రియా-త్కురుతే పాపం తద్రాత్రియా-త్ప్రతిముచ్యతే । సర్వ వర్ణే మహాదేవి సంధ్యావిద్యే సరస్వతి ॥

ఓజోఽసి సహోఽసి బలమసి భ్రాజోఽసి దేవానాం ధామనామాసి విశ్వమసి విశ్వాయు-స్సర్వమసి సర్వాయు-రభిభూరోమ్ । గాయత్రీ-మావాహయామి సావిత్రీ-మావాహయామి సరస్వతీ-మావాహయామి ఛందర్షీ-నావాహయామి శ్రియ-మావాహయామి గాయత్రియా గాయత్రీ చ్ఛందో విశ్వామిత్రఋషి స్సవితా దేవతాఽగ్నిర్ముఖం బ్రహ్మా శిరో విష్ణుర్హృదయగ్ం రుద్ర-శ్శిఖా పృథివీ యోనిః ప్రాణాపాన వ్యానోదాన సమానా సప్రాణా శ్వేతవర్ణా సాంఖ్యాయన సగోత్రా గాయత్రీ చతుర్విగ్ంశత్యక్షరా త్రిపదా షట్కుక్షిః పంచ-శీర్షోపనయనే వినియోగః । ఓం భూః । ఓం భువః । ఓగ్ం సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః । ఓగ్ం సత్యమ్ । ఓం తథ్సవితుర్వరేణ్యం  భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥ ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూ-ర్భువ-స్సువరోమ్ ॥

**జపసంకల్పం**

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమోపాత్త సమస్త దురిత క్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిస్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం సంధ్యాంగ యథాశక్తి గాయత్రీ మహామంత్ర జపం కరిష్యే ॥

**కరన్యాసం**

ఓం తథ్సవితుః బ్రహ్మాత్మనే అంగుష్టాభ్యాం నమః ।
వరేణ్యం విష్ణవాత్మనే తర్జనీభ్యాం నమః ।
భర్గో దేవస్య రుద్రాత్మనే మధ్యమాభ్యాం నమః ।
ధీమహి సత్యాత్మనే అనామికాభ్యాం నమః ।
ధియో యో నః జ్ఞానాత్మనే కనిష్టికాభ్యాం నమః ।
ప్రచోదయాత్ సర్వాత్మనే కరతల కరపృష్టాభ్యాం నమః ।

**అంగన్యాసం**


ఓం తథ్సవితుః బ్రహ్మాత్మనే హృదయాయ నమః।
వరేణ్యం విష్ణవాత్మనే శిరసే స్వాహా ।
భర్గో దేవస్య రుద్రాత్మనే శిఖాయై వషట్ ।
ధీమహి సత్యాత్మనే కవచాయ హుమ్ ।
ధియో యో నః జ్ఞానాత్మనే నేత్రత్రయాయ వౌషట్ ।
ప్రచోదయాత్ సర్వాత్మనే అస్త్రాయఫట్ ।
ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ।



**ధ్యానం**

ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయై-ర్ముఖై-స్త్రీక్షణైః ।
యుక్తామిందుని బద్ధ-రత్న-మకుటాం తత్వార్థ వర్ణాత్మికామ్।
గాయత్రీం-వరదాభయాంకుశకశాశ్శుభ్రంకపాలంగదామ్ ।
శంఖంచక్ర మథారవింద యుగళం హస్తైర్వహంతీం భజే ॥

**గాయత్రీ మంత్రం**




(క్రింది గాయత్రీ మంత్రాన్ని యథాశక్తి 11 లేదా 108 సార్లు జపం చెయ్యాలి.)

**ఓం భూర్భువస్సువః ॥ తథ్సవితుర్వరేణ్యం  భర్గో దేవస్య ధీమహి ।**

**ధియో యో నః ప్రచోదయాత్ ॥**

**ప్రాతఃకాల సూర్యోపస్థానం**

(లేచి నిలబడి నమస్కరిస్తూ క్రింది మంత్రాన్ని చదవాలి)
ఓం మిత్రస్య చర్షణీ ధృత శ్రవో దేవస్య సాన సిమ్ । సత్యం చిత్రశ్ర వస్తమమ్ । మిత్రో జనాన్ యాతయతి ప్రజానన్-మిత్రో దాధార

పృథివీ ముతద్యామ్ । మిత్రః కృష్టీ రనిమిషాఽభి చష్టే సత్యాయ హవ్యం ఘృతవద్విధేమ । ప్రసమిత్ర మర్త్యో అస్తు ప్రయస్వా న్యస్త ఆదిత్య శిక్షతి వ్రతేన । న హన్యతే న జీయతే త్వోతోనైన మగ్ంహో అశ్నో త్యంతితో న దూరాత్ ॥

## దిగ్దేవతా నమస్కారం

(లేచి నిలబడి నమస్కార ముద్రతో పది దిక్కులకీ నమస్కరించాలి.)
ఓం నమః ప్రాచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః । (తూర్పు)
ఓం నమో దక్షిణాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః । (దక్షిణం)
ఓం నమః ప్రతీచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః । (పడమర)
ఓం నమ ఉదీచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః । (ఉత్తరం)
ఓం నమ ఊర్ధ్వాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః । (ఆకాశం)
ఓం నమోఽధరాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః । (భూమి)
ఓం నమోఽవాంతరాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః । (నలు దిక్కుల)

## ముని నమస్కారం

నమస్కార ముద్రతో గంగా-యమునాది నదుల మధ్య వశిస్తూ తపస్సు చేసే మునులను తలుచుకుంటూ నమస్కరించాలి.
నమో గంగా యమునయో-ర్మధ్యే యే వసంతి తే మే ప్రసన్నాత్మాన శ్చిరంజీవితం-వర్ధయంతి నమో గంగా యమునయో-ర్మునిభ్యశ్చ నమో నమో గంగా యమునయోర్మునిభ్యశ్చ నమః ॥

## సంధ్యాదేవతా, మాతృ పితృ మరియు గురువును మనసులో స్మరించుకొని నమస్కారం చేయవలెను

సంధ్యాయై నమః । సావిత్ర్యై నమః । గాయత్ర్యై నమః । సరస్వత్యై నమః । సర్వాభ్యో దేవతాభ్యో నమః । దేవేభ్యో నమః । ఋషిభ్యో నమః । మునిభ్యో నమః । గురుభ్యో నమః । పితృభ్యో నమః । మాతృభ్యో నమః। కామోఽకార్షీ ర్నమో నమః । మన్యు రకార్షీ ర్నమో నమః । పృథివ్యాపస్తేజో వాయురాకాశాత్ నమః ॥

ఓం నమో భగవతే వాసుదేవాయ । యాగ్ం సదా సర్వభూతాని చరాణి స్థావరాణి చ । సాయం ప్రాత ర్నమస్యంతి సా మా సంధ్యాఽభిరక్షతు ॥

శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే ।
శివస్య హృదయం-విష్ణుర్విష్ణోశ్చ హృదయం శివః ॥
యథా శివమయో విష్ణురేవం-విష్ణుమయః శివః ।
యథాంతరం న పశ్యామి తథా మే స్వస్తిరాయుషి ॥
నమో బ్రహ్మణ్య దేవాయ గో బ్రాహ్మణ హితాయ చ ।
జగద్ధితాయ కృష్ణాయ గోవిందాయ నమో నమః ॥

## గాయత్రీ ఉద్వాసనం

నమస్కార ముద్రతో గాయత్రీ శక్తిని మన లోపలికి ఉద్వాసన చేసుకోవాలి.

ఉత్తమే శిఖరే జాతే భూమ్యాం పర్వతమూర్ధని । బ్రాహ్మణేభ్యోఽభ్యనుజ్ఞాతా గచ్ఛదేవి యథాసుఖం । స్తుతో మయా వరదా వేదమాతా ప్రచోదయంతీ పవనే ద్విజాతా । ఆయుః పృథివ్యాం ద్రవిణం బ్రహ్మవర్చసం మహ్యం దత్వా ప్రజాతుం బ్రహ్మలోకమ్ ॥

## భగవన్నమస్కారం

నమోఽస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్ర పాదాక్షి శిరోరు బాహవే ।
సహస్ర నామ్నే పురుషాయ శాశ్వతే సహస్రకోటీ యుగ ధారిణే నమః ॥

ఆకాశాత్పతితం తోయం-యథా గచ్ఛతి సాగరమ్ ।
సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి ॥

వాసనా-ద్వాసుదేవస్య వాసితం తే జగత్రయమ్ ।

సర్వభూత నివాసోఽసి శ్రీవాసుదేవ నమోఽస్తుతే ॥
శ్రీ వాసుదేవ నమోఽస్తుతే ఓం నమ ఇతి ।

**అభివాదం :** నమస్కార ముద్రతో సప్త ఋషులను తలుచుకుంటూ నమస్కరించాలి

**ఈశ్వరార్పణం**

కుడిచేతిలో నీళ్ళు తీసుకొని క్రింది మంత్రం చదువుతూ పళ్ళెంలోకి వదలాలి
కాయేన వాచా మనసేంద్రియైర్వా

బుద్ధ్యాఽత్మనా వా ప్రకృతే స్స్వభావాత్।
కరోమి యద్యత్సకలం పరస్మై

శ్రీమన్నారాయణాయేతి సమర్పయామి ॥
హరిః ఓం తత్సత్ । తత్సర్వం శ్రీ పరమేశ్వరార్పణమస్తు ।





## శ్రీవిద్యా మందిరాలు

# ఔషధ లలితా త్రిపుర సుందరి ఆలయం

ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరినీ ఆరోగ్య సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. ఇటువంటివారి కోసమే అన్నట్లు, ఔషధ లలితా త్రిపుర సుందరి రూపంలో ఒక ఆలయంలో అమ్మవారు వెలిశారు. ఈ ఆలయం, చెన్నై-తిరుపోరూర్-చెంగల్పేట మార్గంలో చెన్నై నుండి 50 కిలోమీటర్ల దూరంలో సెంబాక్కం వద్ద ఉంది. ( చెన్నై నుండి తిరుపోరూర్ వరకు, దూరం 43 కిలోమీటర్  తిరుపోరూర్ నుండి ఆలయానికి 7కిలోమీటర్ మరియు చెంగల్పేట నుండి ఆలయానికి 27 కిలోమీటర్ )

శ్రీపీఠం శ్రీ మహా లలితా త్రిపురసుందరి యొక్క సింహాసనం. ఈ సాటిలేని, అసమానమైన శ్రీ పీఠ సింహాసనం ఆమె జీవిత భాగస్వామి మరియు గురువు శ్రీ మహా సదాశివుని ఎడమ ఒడి. ఈ సింహాసనం వద్ద నుండే, జగన్మాత సమస్త విశ్వాన్ని రక్షిస్తుంది మరియు ఆశీర్వదిస్తుంది. శ్రీ స్వామి ఒడి అనేది అదృశ్య శక్తి, ఇక్కడి నుండే అమ్మ తన మాయలన్నింటినీ ప్రదర్శిస్తూ ఉంటుంది.

శ్రీపీఠం వద్ద శ్రీ శక్తి మూడు రూపాలలో కనపడుతుంది. అవిః

**1. శ్రీ బాలా (ఆడపిల్ల)**

**2. శ్రీ తరుణి (యువతీ)**

**3. శ్రీ లలిత త్రిపురసుందరి (జగన్మాత)**



ఇక్కడ శ్రీచక్రం 2008లో ప్రతిష్ఠించబడింది. శ్రీమద్ ఔషధ లలితా మహా త్రిపుర సుందరీ విశ్వరూప మూలికా స్వరూపం పరమశివుడు కరుణతో అంబికా రూపాన్ని ధరించి, సకల జీవరాశులను ఆశీర్వదిస్తూ ఉన్నాడు.కనుక, పరమశివుడే  శ్రీ లలిత అని






చెబుతారు..

కాంచీపురం రెండవ ఆవరణ పరిమితిలో ఉన్న శ్రీపీఠంలోని శ్రీచక్రరాజసభలో స్వర్ణరథంలో శ్రీనగర సామ్రాజ్యదాయినిగా ఆమె దర్శనమిస్తున్నది.

హరి, హర మరియు అంబిక అనే మూడు మూర్తుల స్వరూపమైన దేవత, రసాయనాలు ఏవీ కలవని, రంగు లేని మూలికల ద్వారా సృష్టించబడింది. అనేక వందల సంవత్సరాల తర్వాత, అంబిక సంకల్పం కారణంగా, ఋషుల మార్గ దర్శకత్వంలో, ఇక్కడ అమ్మ రూపం రూపు దిద్దుకున్నది. సిద్ధ పద్ధతులను అనుసరించి మరియు కుండ మండల యాగములు చేసిన తర్వాత సృష్టించబడింది.

ఔషధ లలితా త్రిపురసుందరి యొక్క పవిత్ర రూపములో అనేక బాణలింగములు, సాలిగ్రామములు, అంబిక యొక్క శ్రీచక్రములు మరియు త్రిపురా చక్రములు నిక్షిప్తం చేయబడినవి. ఈ విధంగా అత్యంత శక్తివంతమైనటువంటి త్రిపుర సుందరీ రూపం ఇక్కడ భక్తులను అనుగ్రిస్తూ ఉన్నది.

శ్రీ లలితా మహా త్రిపురసుందరి, తొమ్మిది అడుగుల పొడవు, విశ్వ రూపంలో, ముందరివైపు కనపడే హస్తములలో అంకుశము (శ్రీ అశ్వారూఢ శక్తి) మరియు పాశములను (శ్రీ సంపత్కరి శక్తి) వెనుక కనపడే హస్తములలో పంచబాణము (శ్రీ వారాహి శక్తి) మరియు చెఱకు గడ (శ్రీమాతంగి శక్తి) ధరించి ఉంటుంది. మరొక అద్భుత దృశ్యం ఏమిటంటే, ఎత్తైన అంతస్తులో ఆసీనురాలైన ఔషధ లలితా త్రిపుర సుందరీ దేవి దర్శనానికి వెళ్లేటప్పుడు ఎక్కే మెట్లకిరువైపులా తిథినిత్యా దేవతల రూపములు కూడా దర్శనం ఇస్తాయి. మెట్లుగా అనుసంధానించబడి భక్తులకు మేలు చేస్తుంది.

### ఆలయంలో జరిగే విశేష పూజలు

- ప్రతి నెలా పౌర్ణమి నాడు ఔషధ లలితాంబికా సన్నిధిలో నవావరణ పూజ, బాలా త్రిపుర సుందరికి ఉయ్యాల సేవ జరుపబడి, అర్ఘ్య ప్రసాదం, మూలికా ప్రసాదం భక్తులకు వితరణ చేయబడుతుంది.
- వివాహం కానివారికి, సంతానం లేని వారికి, బాలా త్రిపుర సుందరి సన్నిధిలో పౌర్ణమి నాడు పిండి దీపం వెలిగించి విశేష పూజ చేయబడుతుంది.





- మాఘ పాడ్యమి నుండి తొమ్మిది రోజులు రాజమాతంగి నవరాత్రులు ఆశ్వయుజ మాసంలో బాలా త్రిపుర సుందరీ బ్రహ్మోత్సవాలు 15 రోజులపాటు నిర్వహించబడతాయి.
- ఆశ్వయుజ మాస పూర్వ ఫల్గుణీ నక్షత్రం రోజున బాలా త్రిపుర సుందరీ జయంతి ఉత్సవము.
- చైత్ర పౌర్ణమి నాడు బాలా త్రిపుర సుందరీ దేవికి 108 కలశాల పాలాభిషేకం
- ఆషాఢ మాసం పూర్వ ఫల్గుణి నాడు వార్షిక అభిషేకం
- ఆషాఢ, పుష్య మాసాలలో శుక్రవారం నాడు దశమహావిద్యల జయంతి,
- మహా షష్టి, కృష్ణ జయంతి ఆరాధన
- ఆషాఢ మాసంలో మహా శివరాత్రి నాడు విశేష పూజలు

**ఆలయం చేరడానికి మార్గాలు**

రైలు మార్గము :

రైలులో చెన్నై వచ్చి అక్కడి నుండి బస్సులో పోరూరు గానీ, చెంగల్పట్టు గానీ చేరుకోవచ్చును. అక్కడి నుండి ఆలయం 7 నుండి 10 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నది.

విమాన మార్గము :

చెన్నై మీనంబాకం విమానాశ్రయంలో దిగి, అక్కడినుండి పోరూరు గానీ, చెంగల్పట్టు గానీ చేరుకోవచ్చును. అక్కడి నుండి ఆలయం 7 నుండి 10 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నది.

Mail : sreepeedam@gmail.com

www.sripeedam.com

Mobile : +91-9789921151, +91-9566093515



నివారణోపాయములు

# ఎముకలకు సంబంధించిన బాధల నుండి విముక్తి

మనలో కొంతమందికి పదే పదే ఏదో ఒక ప్రమాదంలో ఎముకలు విరగడం, తద్వారా మంచం పట్టడం జరుగుతూ ఉంటుంది. ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ, ఎప్పుడూ ఏదో ఒక ఎముకల సంబంధిత బాధను అనుభవిస్తూ ఉంటారు. దీనికి అనేక పరిహారాలు ఉన్నప్పటికీ, అన్నిటికన్నా సులభమైనవి, శక్తివంతమైనవి రెండు పరిహారాలు గమనిద్దాము.

1. ఎముకలలో ఉన్న శక్తి శనీశ్వరునికి సంబంధం కలిగి ఉంది అని చెబుతారు. ఈ శక్తి లోపించినప్పుడు, ఎముకలలో బలం లేకపోవడం (ఆర్థో పారోసిస్) లేదా ఇతర సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. అప్పుడు శనీశ్వరుని దీపకాంతి రూపంలో కానీ, మంత్ర జపం ద్వారా కానీ అభిషేకం చేయడం ద్వారా కానీ ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఈ సమస్య చాలావరకు పరిష్కరింపబడుతుంది. అదెలాగ అంటే,

నల్ల వత్తులు (నల్లని వస్త్రంతో చేసిన వత్తులు) చేసుకుని, ఆ వత్తుల చివర ఒక చిటికెడు నల్ల నువ్వులను వేసి, ప్రమిదలో నువ్వులనూనె పోసి, ఆ వత్తిన ఆ ప్రమిదలో పెట్టి, అది వెలిగించి, ఆ దీపకాంతిని ఆజ్ఞా చక్రం ద్వారా (అనగా నుదురు) స్వీకరిస్తున్నట్లుగా భావిస్తూ దిగువనిచ్చిన శనీశ్వర మంత్రాన్ని 19 సార్లు చదవాలి.

**"ఓం శమగ్ని రగ్ని భిస్కరశ్చన్న స్తపతు సూర్యః శం వాతోవా త్వరపా అపఃశ్రితః శనీశ్వరాయైనమః పాహిమాం రక్షమాం"**

ఈ విధంగా ప్రతి రోజూ ఒకే సమయంలో ఒకే స్థలంలో చేయడం ద్వారా శనీశ్వర శక్తిని ప్రేరేపించవచ్చును.

దీనితోబాటు ప్రతి రోజూ, శనీశ్వర మంత్రాన్ని 108 సార్లకు తక్కువ కాకుండా జపం చేయాలి.

2. మరొక పరిహారం – శివలింగానికి రుద్ర నమక చమకాలతో నువ్వుల నూనెతో అభిషేకం చేయాలి. ఇది ప్రదోష కాలం అంటే సూర్యాస్తమయానికి ఒక అరగంట ముందు ప్రారంభిస్తే విశేష ఫలితం వస్తుంది.

3. లలితా సహస్రనామంలో సప్త ధాతువులకు సంబంధించిన ఏడు మంత్రాలు ఉన్నాయి. అందులో ఎముకలకు సంబంధించిన మంత్రము "**మూలాధారాంబుజారూఢా పంచవక్త్రా అస్థి సంస్థితా**". ఎముకలలో నిబిడీకృతమైనటువంటి అమ్మవారి శక్తిని ప్రేరేపించడానికి ఈ మంత్రంతో లలితా సహస్రనామాన్ని సంపుటీకరణం చేసి, ప్రతిరోజూ అమ్మవారికి కుంకుమ పూజ చేసి, ఆ కుంకుమను నుదుట ధరించడం ద్వారా సమస్య చాలావరకు పరిష్కరింపబడుతుంది. ఇలాగ, కనీసం 90 రోజులు ఒకే సమయంలో ఒకే స్థలంలో చేయడం ఎంతైనా ఉత్తమం.

ఈమంత్రానికి సంబంధించిన ఆడియో దిగువ లింక్ ద్వారా పొందవచ్చును.

https://srimeru.org/remedies/telugu/

గురువాణి

# ప్రశ్నలు - సమాధానములు

## 1. నాలోనే ఉన్న అమ్మను విగ్రహంలో ఊహించుకుని ఎందుకు పూజ చేయాలి ?

జవాబుః

సర్వం ఖల్విదం బ్రహ్మ .....     ఇందుగలడందులేడని సందేహము వలదు .....

అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః .....

అని శాస్త్రాలు పలుమార్లు ఘోషిస్తూ ఉన్నప్పటికీ, భగవంతుని మనలోను, సకల చరాచర వస్తు ప్రపంచంలోనూ చూడడం, అనుభవం లోకి తెచ్చుకోవడం అన్నది దుస్సాధ్యమే అవుతుంది. దీనికి కారణం మన తప్పు కాదు. అమ్మవారి యొక్క బలమైన మాయ. అది లేకపోతే జగత్తు నడవదు. అందుచేత, భగవంతుని మీద భక్తి, శ్రద్ధ, నమ్మకం ఉన్నవారు ఆ భగవత్ శక్తిని విశ్వంలోనుండో, మనలో నుండో ఒక విగ్రహం లేదా యంత్ర ప్రతీకలో ఆవహన చేసి, పూజ చేయడం ఇప్పుడు జరుగుతున్న విధానం. దీని ద్వారా మన ఆలోచనలకు వాక్కునకు అతీతమైన అనంతమైన శక్తిని పరిమితమైన శరీరంలోనూ, పరిమితమైన విగ్రహము లేదా యంత్రములోనూ భావించడం సులభం. అందుచేత, మనలోనే భగవంతుడు ఉన్నప్పటికీ, ప్రత్యేకంగా విగ్రహం లేదా యంత్రం లో ఆవాహన చేసి పూజ చేయడం జరుగుతుంది.

## 2. భగవంతుని విగ్రహము లేదా యంత్రములకు పొరపాటున కాలు తగిలితే తప్పు అవుతుందా?

జవాబుః

విగ్రహానికి లేదా యంత్రానికి కాలు తగిలినప్పుడు తప్పుగా భావించడం మనకు ఆ విగ్రహంలో ఉన్న భగవంతుని మీద ఉన్న భక్తి సూచనగానే భావించాలి. నిజానికి పొద్దున్న లేవగానే భూమి మీద పాదం మోపినప్పుడు భూమోస్కలిత పాదానాం అన్న మంత్రం చెప్పి, అమ్మా, తెలిసి నిన్ను నా కాలితో స్పృశిస్తున్నాను, క్షమించు అని ప్రార్థించడం చాలా మంది చేస్తారు. ఇది మనలో ఉన్న భక్తిని పెంపొందించే మార్గంలా చూడాలే కాన, అదేదో తప్పు జరిగినట్లు భావించకూడదు.

## 3. నేను ఏమి చేసినా ప్రతిదానిలో, ఈ ప్రకృతిలోని మిగిలిన జీవరాశులను నష్టపరుస్తున్నాను కదా! ఇది తప్పు కాదా?

జవాబుః

గాలి పీలుస్తున్నప్పుడు అనేక సూక్ష్మ క్రిములు మరణిస్తాయనడం సత్యం. ఇక్కడ గమనించవలసినది ఏమిటంటే, అసంకల్పితంగా జరుగుతున్న శ్వాస ప్రక్రియ వల్ల, జరిగే కొన్ని అనర్థాలకు మనం పూర్తిగా బాధ్యులం కాము. భగవత్ ప్రేరేపణ చేతనే, శ్వాస కలుగుతుంది. అందుచేత, మనం తెలిసి, కావాలని ఎవరికైనా హాని చేస్తున్నామా, లేక ఇలా మన ప్రమేయం లేకుండా – అనగా నడుస్తూ ఉన్నప్పుడు కాలిక్రింద పడి కొన్ని క్రిమి కీటకాలు మరణించడం – జరిగే అనర్థాలకు, మనకు పూర్తి బాధ్యత ఉండదు. అందుకే క్షమాపణ మంత్రం చెబుతూ ఉన్నప్పుడు, ఎందుకైనా మంచిదని, అనాజ్ఞాతం , యదాజ్ఞాతం – అంటే తెలిసి చేసినా, తెలియక చేసినా, జరిగిన దోషాలనుండి నన్ను రక్షించు అని అర్థం.

## సాధకుల అనుభవాలు

# పీఠంలో పొందిన అనుభూతి

**శ్రీ గురుభ్యో నమః**

పూజ్య గురుదేవుల చరణకమలములకు నమస్కరించి మీ శిష్యురాలు వినమ్రతతో విన్నవించుకుంటున్న నా సాధన అనుభవాలు.



Avancha Kalavati , Chinmayi

గురూజీ, నేను మీ సంరక్షణలోకి వచ్చి సుమారు 5 – 6 సంవత్సరాలు అవుతున్నా, నేనూ చిన్మయిూ గత మే నెలలో సేవకు పీఠానికి వచ్చాము. ఆరు సంవత్సరాలలో నెమ్మదిగా జరిగిన సాధన అనుభవాలు అనిర్వచనీయమైన ఆలోచనలతో నిండిన మనస్సు, బుద్ధి – సేవకు వచ్చి ఉన్న ఆ 15 రోజులలో జరిగాయి. అక్కడ ఉండి అమ్మగారు, గురువుగారు, విశాలమ్మ గారు చెప్పిన పనులు చేసుకుంటూ వెళ్ళాము, అంతే, ఇంటికి వచ్చాక తెలిసినది ఎలాంటి మార్పులు వచ్చాయో అని. మనస్సు, బుద్ధి, ఆలోచనారహితంగా నిశబ్దంగా ఉన్న సరస్సులా. అందులో తామరపువ్వుల వంటి ఆనందం నిండి ఉంది. అందరితో మాట్లాడుతూ ఉన్నా దానిలో ఉన్న ఆ అందమైన భావన చెదరడం లేదు. ఇదంతా అమ్మ మరియు గురువుగారి సాన్నిధ్యంలో ఉండడం వల్ల జరిగినది. సేవనుండి తిరిగి వచ్చాక నన్ను నేను గమనించుకుంటే నా మానసిక స్థితి ఎంత ప్రశాంతంగా ఉందంటే, అంతకు ముందున్న అలజడి అస్థిరత్వం, దుఃఖం తో నిండిన మనస్సు ఇప్పుడు ప్రశాంతంగా, స్థిరంగా ఉన్నది. పరిస్థితులు మారాయా అంటే లేదు, ఇదివరకూ ఎలా వున్నాయో అలానే ఉన్నాయి. కానీ మార్పు నాలోనే వచ్చింది. సేవలో గురువుగారు కొన్ని సూక్తులు చెబుతారు అని చెప్పారు. కాకపోతే ఈసారి మన పీఠం తరలించడం కార్యక్రమాల వల్ల గురువుగారు ఎంతో తీరిక లేకుండా పనిలో నిమగ్నమై ఉన్నారు. మాట్లాడడానికి సమయం చిక్కలేదు. ఎవరికి కేటాయించిన పనులలో వారు నిమగ్నమై ఉన్నారు. మరి మార్పు ఎలా వచ్చిందంటే గురువుగారు దక్షిణామూర్తిలా మౌనంగా మాపై జ్ఞానధార కురిపించారు. నాలోని మలినాలు గురువుగారి కరుణాపూరితమైన కాంతులలో దగ్ధమై స్వచ్ఛమైన జ్యోతిలా వెలిగింది. విత్తనంలో చెట్టు ఉన్న మాదిరిలో నాలోని అజ్ఞానం తొలగి సంతోషం అనే చెట్టు మొలకెత్తడం మొదలైనది. ఇది కదా భాగ్యం!

గురుమండల పూజ సందర్భంగా జపకాంతి తామరపూవులా వికసించి ఆ కాంతి పాదుకలపై ప్రసరించి ఆ అరుణాంబా సహిత శ్రీ గురు కరుణామయుల వారు "నేను మీతోనే ఉన్నాను చూడండి!" అన్న నిదర్శనం చూపారు. ధన్యోస్మి గురుదేవ!

పీఠంలో భాగంగా నేను గురుఅమ్మ ఆజ్ఞతో అమ్మ సేవ చేసుకునే భాగ్యం కలిగినది. అమ్మకదా, పనిలో ఉండగా నా మంచి చెడు వినమ్రంగా విన్నవించుకున్నాను. ఉదయం లేచి ఒక రోజు అమ్మ దగ్గరికి వెళ్ళాను. అమ్మ పూజలో ఉన్నారు, అమెరికాలో ఉన్న మా అబ్బాయి జాబ్ కోసం పడుతున్న బాధను గురించి అమ్మకు నార్మల్ గా చెప్పాను. అమ్మ మరుసటి రోజునా చేతిలో ఒక హనుమంతుని పటం పెట్టి ఆంజనేయ తోక పూజ 40 రోజులు చెయ్యిఅని అన్నారు. నేను హనుమజ్జయంతి రోజున తోక పూజ మొదలు పెట్టాను . అమ్మ చెప్పిన నియమ నిబంధనలతో చేశాను. సరిగ్గా 20 రోజుల తరువాత మా బాబు ఉద్యోగం వచ్చింది అని చెప్పాడు. నమ్మలేము, కాని అదే నిజం. అమ్మ చల్లని దీవెనలో ఇంటికి వచ్చాక నా కొంగులో ఆనందాన్ని మూటకట్టినట్టుగా ఉన్నది.

గురువుగారూ, అమ్మతో గడిపిన ఈ కొద్ది సమయం ఇంత వెలకట్టలేని విధంగా ఉంటుందని నేను కలలో కూడా ఊహించలేదు. అందుకే గురువుగారు పదేపదే మన అందరినీ పీఠానికి స్వయంగా రావాలి అని అంటారు. అది ఎందుకు అని ఇప్పుడు నాకు అర్థమైయింది. మనలనే ఉద్ధరించడానికి కదా. గురువుగారితో పీఠంలో పొందిన అనుభవాలని నేను ఎప్పటికీ మరవలేను.

గురువాణి

## సాధకుల అనుభవాలు

# పంచదశి తో పరివర్తనం

**శ్రీ మాత్రే నమః**

**శ్రీ గురుభ్యోనమః**

నా పేరు కిరణ్మయి, నాకు ఒక సంవత్సరం క్రితం లండన్‌లో గురూజీ పంచదశి మంత్రాన్ని ఉపదేశించారు.

అప్పటి నుండి నేను నాలో పరివర్తనను చూశాను. పంచదశి అనేది లలితా త్రిపుర సుందరి దేవి మంత్రం. ఆమెను "భోగ మోక్ష ప్రదాయని" అంటారు. ఆమె జీవితంలో భోగం ఇస్తుంది అంటే మీరు కోరుకున్నది మీకు లభిస్తుంది, కొన్నిసార్లు మీరు ఏమీ అడగకపోయినా మీరు అనేక భౌతిక లాభాలను పొందుతారు. ఆమె మహామాయా స్వరూపిణి. కాబట్టి ఆమె భోగం (భౌతిక లాభాలు) ఇస్తుంది అని నేను చెప్పినప్పుడు ఇక్కడ సాధకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది / (ఇక్కడ ఒక వల ఉంది), ఒక వ్యక్తి ఆ భౌతిక లాభాలకు జోడించబడితే అతని / ఆమె సాధన పూర్తిగా నాశనం అవుతుంది.వారు మళ్ళీ మూలాధార చక్రానికి తిరిగి వస్తారు. మరియు వారు ఉన్నత స్థాయి కి చేరడం చాలా కష్టం అవుతుంది. కానీ ఒక వ్యక్తి భౌతిక లాభాలను తన(లలితమ్మ) మాయగా తీసుకుంటే మరియు భౌతిక లాభాలతో ముడిపడి ఉండకపోతే అప్పుడు మనలో నిజమైన పరివర్తన మొదలవుతుంది, లేకపోతే మనం మన జీవితమంతా సాధారణ మనిషిగానే ఉంటాము. మనకు గురూజీ చెప్పేది ఏమిటంటే,

**"జీవితంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా, జీవితంలో ఏం జరిగినా, అమ్మవారి పవిత్ర పాదాలను ఎప్పటికీ విడిచిపెట్టవద్దు".**

నేను పంచదశి మంత్రం తీసుకున్నప్పటి నుండి నా ఆలోచన విధానం చాలా మారిపోయింది. మీ చుట్టూ ఉన్న వ్యక్తులతో పంచదశి మిమ్మల్ని కలుపుతుంది. ఇది మిమ్మల్ని మీ ఆత్మతో కలుపుతుంది. అది మీలోని పరమాత్మతో మిమ్మల్ని కలుపుతుంది. మీరు మీ చుట్టూ ఉన్న అన్ని జీవుల పట్ల ప్రేమను చూపించడం ప్రారంభిస్తారు. మన ఆనందం మరియు సంతృప్తి అందరితో ఒకటిగా ఉండటమే అని ఈ మంత్రం మనకు తెలియజేస్తుంది. ఎవరైనా మీ గురించి ప్రతికూలంగా మాట్లాడినా లేదా ఎవరైనా మీకు హాని చేసినా మీరు అవతలి జీవి పట్ల కరుణ చూపుతారు. వారు చేసిన పనికి మీరు ఇకపై కోపం తెచ్చుకోరు. అంతిమంగా ఈ ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కారు. మనలో ప్రతి ఒక్కరికి భిన్నమైన స్వభావాలు ఉంటాయి. మనమంతా ఒక్కటే. దైవిక తల్లికి వేర్వేరు అవతారాలు ఉన్నట్లే మనందరికీ వేర్వేరు అవతారాలు ఉన్నాయి. మనలో ప్రతి ఒక్కరికి భిన్నమైన తత్వాలు మరియు నైపుణ్యాలు ఉంటాయి. మనం ఒకరితో ఒకరు పోటీ పడటం మరియు జీవితంలో ఎవరైనా ఎదుగుతున్నారని / మంచిగా ఉన్నారని అసూయ చెందడం కంటే మనం ఒకరికొకరు సహాయం చేసుకోవాలి మరియు జీవితంలోని ప్రహేళిక(చిక్కు)ను పరిష్కరించుకోవాలి. ఎప్పుడైతే ఆ దివ్యమాత మన గురించి ఎలా ఆలోచిస్తుందో అదే విధంగా మనం ఆలోచించగలిగితే మనలో దైవత్వాన్ని అనుభవిస్తాం. ఉదాహరణకు, ఒకే జీవిత అభిరుచులు ఉన్న ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు కలుసుకున్నట్లయితే మరియు జీవితంలోని అన్ని విషయాల గురించి వారి ఆలోచనలు ఒకేలా ఉంటే, వారు కలిసి అదే విషయాలను అనుభవిస్తే, అదే సమయంలో మరొక జీవిలోకి బదిలీ(మార్పు) జరుగుతుంది, అంటే మీ విస్తరణ జరుగుతుంది. అవతలి జీవిని మీలో భాగంగా చేర్చుకోవాలనే స్పృహ, తద్వారా మీరిద్దరూ మాట్లాడకుండానే ఒకే ఆలోచనలను అనుభవించవచ్చు. దీనినే "దిగంబర తత్వం" అంటారు.

అమ్మవారి నిజమైన ఫలవంతమైన ఆరాధనకు మూడు షరతులు ఉన్నాయి. మూడు కోరికలను వదులుకోవాలి:

1. సంపద కోసం కోరిక

2. స్త్రీ పట్ల కోరిక

3. ప్రాపంచిక విజయం కోసం కోరిక

దీనినే నిజమైన సౌభాగ్యం అంటారు. ఆనందం యొక్క నిజమైన నిర్వచనం మనందరికీ తెలియదు. మీరు మీ గురువు నుండి జ్ఞానాన్ని పొందినప్పుడు మరియు అదే జ్ఞానాన్ని మీ చుట్టూ ఉన్న ఇతరులతో పంచుకున్నప్పుడు నిజమైన ఆనందం వస్తుంది. మనం అవసరంలో ఉన్నవారికి ఏదైనా దానం చేసినప్పుడు మనకు నిజమైన ఆనందం లభిస్తుంది. ఒక వ్యక్తి నొప్పి నుండి కోలుకోవడం మీరు చూసినప్పుడు మీరు నిజమైన ఆనందాన్ని అనుభూతి చెందగలుగుతారు. పేదలకు ఆహారం ఇచ్చినప్పుడు మనకు నిజమైన ఆనందం లభిస్తుంది. ఇవన్నీ మనకు శాశ్వత ఆనందాన్ని ఇస్తాయి. ప్రపంచ పర్యటనకు వెళ్లడం, విహారయాత్రకు వెళ్లడం, మంచి ఆహారం తినడం, సినిమాలకు వెళ్లడం వంటి వాటి వల్ల మనం సంతోషంగా ఉండలేము. ఇవన్నీ తాత్కాలిక సంతోషాలు, సంతృప్తి లేనివి.

ఈ విశ్వం మొత్తం మీతో సంభాషించడానికి ప్రయత్నిస్తుందని మీరు అనుకోలేదా? మేల్కొన్నప్పటి నుండి మనం నిద్రపోయే వరకు మరియు నిద్రలో ఒక కలలాగా, ప్రతి నిమిషం మరియు ప్రతి సెకను ఈ విశ్వం మనతో ఏదో సంభాషణ చేస్తుంది. విశ్వం పంపే సంకేతాలపై శ్రద్ధ వహించండి. సంకేతాలతో బంధం ప్రయత్నించండి మరియు నమూనాను గమనించండి. మేము మాట్లాడుతున్నప్పుడు, స్నానం చేస్తున్నప్పుడు, జాగింగ్ చేస్తున్నప్పుడు, పని చేస్తున్నప్పుడు, నిద్రిస్తున్నప్పుడు మీ మనస్సులో వచ్చే ఆలోచనల సరళిని మీరు గమనించవచ్చు.

మనమందరం దీనిని తెలుసుకోవాలి, ఎక్కడ ప్రాపంచిక ఆనందం ఉంటుందో అక్కడ మోక్షం ఉండదు. ఎక్కడ మోక్షం ఉంటుందో అక్కడ ఆస్వాదన ఉండదు. దివ్యమాత యొక్క గొప్ప ఆరాధకులకు, ప్రాపంచిక సుఖం & మోక్షం రెండూ అందుబాటులో ఉన్నాయి

మానవులు శరీరంలో కూరుకుపోయినప్పుడు, వారిని జీవ అంటారు. జీవాకి ఏమీ అర్థం కాదు. పంచదశి మంత్రాన్ని జపించడం ద్వారా, మనం మన నిజస్వరూపాన్ని కనుగొనవలసి ఉందని నెమ్మదిగా గ్రహిస్తాము. పంచదశి మంత్రాన్ని క్రమం తప్పకుండా జపించే ప్రక్రియలో మరియు దాని యొక్క నిజమైన అర్థాన్ని తెలుసుకోవడం ద్వారా, మన జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు మరియు తన్మాత్రల ద్వారా ఉత్పన్నమయ్యే అన్ని బలహీనతలను మనం అధిగమించవచ్చు. ఒకసారి మనం అలా చేయగలిగితే, మనం నిజంగా ఎవరో తెలుసుకోవడానికి స్పృహ మార్గం వైపు ప్రయత్నిస్తాము. "అసతోమా సద్-గమయా" అంటే నన్ను అసత్యం నుండి సత్యం వైపు నడిపించడం అని తెలుసుకుంటాము. ఇక్కడ మన శరీరాన్ని అసత్యం అంటారు. ఇది మాయ. మనం తరచుగా ప్రపంచం యొక్క మాయలో పడిపోతాము. సత్యమే వెలుగు. జ్ఞానోదయం జీవిత సత్యం. మన జీవితాల నుండి చీకట్లను తొలగించుకోవాలి. చీకటి తామస గుణము. అజ్ఞానం తమస్సు. అహంకారమే తమస్సు. మన స్పృహను చీకటి నుండి వెలుగులోకి తరలించాలి.

"మననా త్రాయతి ఇతి మంత్రః" అంటే ఎప్పుడూ మంత్ర జపం చేసేవారు పరదేవత గురించి తెలుసుకుంటారు. పంచదశిలో 3 కూటములు ఉంటాయి. వాగ్భవ కూటమి, కామరాజ కూటమి & శక్తి కూటమి. వాగ్భవ కూటమి బ్రహ్మ వర్చస్సు మరియు మంచి స్వభావాన్ని ఇస్తుంది. కామరాజ కూటమి ఆశించిన ఫలితాలను ఇస్తుంది. శక్తికూటమి మోక్షం (విముక్తి) ఇస్తుంది.

నేను పంచదశి మంత్రం యొక్క అర్థాన్ని అవగహన చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు, ఈ మంత్రం నిత్య దేవతలతో నేరుగా ముడిపడి ఉందని నాకు తెలిసింది. ఈ మంత్రం లలితా త్రిపుర సుందరి దేవికి చెందినది.

పంచదశి మంత్రం లోని మొదటి సముదాయం యొక్క అర్థం – భ్రాంతి (మాయ) శక్తితో విశ్వాన్ని సృష్టించాలనే కోరిక దైవిక తల్లికి ఉంది. ఈ మొత్తం విషయమే పరమానందం మరియు ఉపాసకులు ఈ పంచదశిని జపించే వారు సాధారణ మానవుని నుండి బ్రహ్మగా రూపాంతరం చెందుతారు.

పంచదశి మంత్రంలోని రెండవ సముదాయం యొక్క అర్థం – సృష్టి పూర్తయిన తర్వాత, దైవిక తల్లి తన జీవనాధార శక్తితో సృష్టిని రక్షిస్తోంది. తల్లి విశ్వం మొత్తాన్ని సంరక్షించడానికి శక్తినిస్తుంది. మళ్ళీ ఈ మొత్తం పట్టుదల ఒక ఆనందం. ఉపాసకుడు ఈ పంచదశిని జపించినప్పుడు అతడు/ఆమె విష్ణువుగా రూపాంతరం చెందుతారు.

పంచదశి మంత్రం మూడవ సముదాయం యొక్క అర్థం : దైవిక తల్లి తాను సృష్టించిన ప్రతిదాన్ని గ్రహిస్తుంది మరియు మనం ఎక్కడ నుండి వచ్చామో ఆ మూలాన్ని లేదా మూలాన్ని చూపుతుంది. ఇదే పరమానందం.

పంచదశి మంత్రాన్ని జపించే ఉపాసకులు నెమ్మదిగా లలిత అని పిలువబడే దివ్యమాతగా రూపాంతరం చెందుతారు. ఆమెను లలితా త్రిపుర సుందరి అంటారు. త్రిపుర పంచదశిలోని మూడు గణాలు మరియు సుందరి అంటే మన దుఃఖాలు మరియు బాధలు మన మనస్సు యొక్క భ్రమలు ,అజ్ఞానం మరియు అహంకారం నుండి పుట్టిన అపోహ అని ఆమె మనకు తెలుసుకునేలా

చేస్తుంది. సత్యాన్ని తెలుసుకున్న రోజున మనం ప్రతిదానిని ప్రేమించడం ప్రారంభిస్తాం. ఆమె ఆధ్యాత్మిక జ్ఞానశక్తి, సుందరికి అసలు అర్థం అదే.

పంచదశి మంత్రం యొక్క సాధారణ అర్థం ఏమిటంటే, ఇది జీవితంలోని మూడు పాత్రలను సృష్టి, జీవనోపాధి మరియు విధ్వంసం గురించి వివరిస్తుంది, తద్వారా అనుబంధం లేకుండా చుట్టూ ఉన్న ప్రతిదానిపై తన భక్తుల హృదయాలలో ప్రేమను పెంచడం ద్వారా భక్తులలో అజ్ఞానం మరియు అహంకారాన్ని తొలగిస్తుంది. ఈ మంత్రం సర్వోన్నతమైన స్వీయ జ్ఞానాన్ని సూచిస్తుంది. పంచదశిని క్రమం తప్పకుండా జపించడం వల్ల చంద్ర కళలతో కూడిన పూర్ణిమ చంద్రుడిలా మనస్సు ఉంటుంది. నిత్య దేవతలందరూ మీ మనస్సులో ఉంటారు. మనం షోడసి మహానిత్య అవుతాము (అహం షోడసి మహానిత్య శ్రీ పాదుకం పూజయామి తర్పయామి నమః)

నాకు పంచదశి మంత్ర దీక్ష ఇచ్చినందుకు మరియు "పంచదశితో పరివర్తన"పై నా అనుభవాలను పంచుకోవడానికి నన్ను అనుమతించినందుకు నా గురూజీకి ధన్యవాదాలు.

**శ్రీ మాత్రే నమః**



**Kiranmayi Chunduru**
**London**



# తెనాలి రామకృష్ణ కధలు

# గాడిదకు నమస్కారం



శ్రీకృష్ణదేవరాయల వారి ఆస్థానంలో ప్రధాన గురువు శ్రీ తాతాచార్యుల వారికి ఒక అలవాటు ఉండేది. దారిలో వెళ్లేటప్పుడు, ఆస్థానంలో మిగిలిన వారి సమక్షంలో, ఎవరైనా ఇతర కులాల వారు ఎదురైతే, ఆయన ఒక గుడ్డతో తన ముఖం కప్పుకుని ముందుకు వెళ్లే వారు. ఇది గమనించిన మిగిలిన వారికి చాలా కోపం వచ్చింది. కానీ రాజుగారికి ఈ విషయాన్ని చెప్పడానికి ఎవరూ సాహసించలేకపోయారు.

మిగిలిన వారు తెనాలి రామకృష్ణతో ఈ విషయం గురించి చర్చించారు. తాతాచార్యుల వారి వింత ప్రవర్తన కారణంగా ఇతరుల మనోభావాలు దెబ్బ తింటున్నాయని, ఈ విధమైన వైరుధ్యంతో ఆయన వ్యవహరించకుండా ఉండేందుకు ఏదైనా ఉపాయం చేయమని వారు తెనాలి రామకృష్ణను అర్థించారు. తెనాలి రామకృష్ణ సరే అని చెప్పి వారిని పంపించివేశాడు.

ఒకరోజు తెనాలి రామకృష్ణ , తాతాచార్యులవారిని ఇదే విషయం గురించి అడిగాడు. ఆయన అలా ముఖాన్ని ఎందుకు కప్పుకుంటారో తెలియజేయవలసినదిగా ప్రార్థించాడు.

తాతాచార్యుల వారు, వారందరూ పాపం చేసిన వారు. వారి ముఖం కూడా చూడకూడదు. అలా వారి ముఖం చూస్తే మరుజన్మలో జంతువులమై పుడతాము. మరి ముఖ్యంగా గాడిదగా జన్మించవలసి ఉంటుంది అని చెప్పారు.

సరే అని తెనాలి రామకృష్ణ అక్కడినుండి వెళ్లిపోయాడు.






కొన్ని రోజుల తరువాత, శ్రీకృష్ణదేవరాయలవారు, తన ఆస్థాన సభ్యులతో వెళుతున్నప్పుడు ఒక గాడిదల గుంపు వారి దారికి అడ్డుగా వచ్చింది.

మంచి తరుణం కోసం వేచిఉన్న తెనాలి రామకృష్ణ, వెంటనే ఆ గాడిదల గుంపు దగ్గరకు వెళ్లి, ఒక్కొక్క గాడిదకు ఒక్కొక్క సారి నమస్కారం చేయడం మొదలు పెట్టాడు.

ఇది చూసిన వారందరూ ఆశ్చర్యంగా అతనినే గమనించసాగారు. శ్రీకృష్ణదేవరాయల వారు ఎందుకు అలా చేస్తున్నావు అని తెనాలి రామకృష్ణను అడిగారు.

మహారాజా, ఈ గార్ధభాలు సామాన్యమైనవి కావు.  ఇవన్నీ గత జన్మలో మన తాతాచార్యులవారి కుటుంబ సభ్యులు. చూడండి, ఈ గార్ధభం గత జన్మలో తాతాచార్యులవారి తాతగారు. ఇది వారి అన్న గారు అని తెనాలి రామకృష్ణ చెప్పాడు.

ఇది విన్న తాతాచార్యులవారికి కోపం వచ్చింది. మా పూర్వీకుల గురించి ఈ విధంగా మాట్లాడడానికి నీకు ధైర్యం ఎలా వచ్చింది అని తాతాచార్యులవారు తెనాలిరామకృష్ణను నిలదీశారు. మహారాజా, ఇతడు నన్ను మా పూర్వీకులను అవమానిస్తున్నాడు అని రాజుగారితో చెప్పాడు.



వెంటనే తెనాలి రామకృష్ణ , క్షమించండి మహారాజా. వారిని గానీ, వారి కుటుంబ సభ్యులను గానీ అవమానించడం నా ఉద్దేశ్యం కాదు. అయితే, తాతాచార్యుల వారే ఒకరోజు నాకు ఈ విషయం చెప్పారు.

ఏ విషయం అని తాతాచార్యుల వారు కోపంగా అడిగారు.

అదే.ఇతర కులాల వారిని చూస్తే మరుజన్మలో గాడిదగా జన్మిస్తారని మీరు చెప్పారు కదా. అని తెనాలి రామకృష్ణ అన్నాడు.

విషయం అర్థం చేసుకున్న శ్రీకృష్ణదేవరాయల వారు మీరు అలా అనడం నిజమేనా అని తాతాచార్యులవారిని ప్రశ్నించారు.

నిజమే మహారాజా అని తాతాచార్యుల వారు జవాబిచ్చారు.

నా రాజ్యంలో కులమత భేదాలు లేవు. అందరూ నాకు సమానమే. ఈ నియమం పాటించని వారు ఎవరైనా సరే, శిక్షార్హులు అవుతారు అని శ్రీకృష్ణదేవరాయల వారు హెచ్చరించారు.

తాతాచార్యుల వారు తన తప్పును తెలుసుకుని, మహారాజును క్షమాపణలు కోరుకున్నారు. తరువాత నుండి తాతాచార్యుల వారు అలా ముఖం కప్పుకుని వెళ్లడం చేయలేదు.

**నీతి:  కులము, మతము, రంగు వంటి భేదాలను ఆధారం చేసుకుని మానవులను విడదీసి వ్యవహరించడం చాలా తప్పు.**

గురువాణి

# నెలలో వచ్చే పండుగలు

7
జూలై
2024

## నెలలో వచ్చే పండుగలు

జూలై 2, మంగళవారం: యోగిని ఏకాదశి

జూలై 3, బుధవారం: కృష్ణ పక్ష ప్రదోష వ్రతం

జూలై 4, గురువారం: మాస శివరాత్రి

జూలై 5, శుక్రవారం జ్యేష్ఠ అమావాస్య

జూలై 6th to 14th : వారాహి నవరాత్రి ఉత్సవాలు

జూలై 7, ఆదివారం: జగన్నాథ రథయాత్ర

జూలై 16, మంగళవారం: కర్కాటక సంక్రాంతి

జూలై 17, బుధవారం: దేవశయని ఏకాదశి & ఆషాఢ ఏకాదశి

జూలై 18, గురువారం: శుక్ల ప్రదోష వ్రతం

జూలై 21, ఆదివారం: గురు పూర్ణిమ & ఆషాఢ పూర్ణిమ వ్రతం

జూలై 24, బుధవారం: సంకటహర చతుర్థి

జూలై 31, బుధవారం: కామిక ఏకాదశి

# గురువాణి

## రాబోయే కార్యక్రమాలు



జూలై 6th to 14th
వారాహి నవరాత్రి ఉత్సవాలు

Srividya Jnana Peetham

# వారాహి నవరాత్రి ఉత్సవాలు!!!

కాంచీపురంలోని మన పీఠంలో !!!

రోజువారీ కార్యక్రమం:

- ఉదయం మరియు సాయంత్రం నిత్య పూజ - వారాహి సహస్రనామ పారాయణం
- వారాహి తర్పణం
- వారాహి యంత్ర పూజ
- వారాహి హోమం - సాంప్రదాయ మరియు అరుదైన ఆహుతి పదార్థాలతో...



జూలై 21th
గురు పూర్ణిమ ఉత్సవాలు

Srividya Jnana Peetham

# గురు పూర్ణిమ ఉత్సవాలు!!!

కాంచీపురంలోని మన పీఠంలో !!!

గురువాణి

# శ్రీవిద్యా తరగతులు

## జూలై  నెలలో శ్రీవిద్య క్లాస్ మాడ్యూల్స్ వివరాలు

**జూలై, 16th (ఇంగ్లీష్ లో)**

**అడ్వాన్స్‌డ్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 7), భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:00 నుండి రాత్రి 8:00 వరకు(ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్)**

**జూలై, 17th (తెలుగులో)**

**అడ్వాన్స్‌డ్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 7), భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:00 నుండి రాత్రి 8:00 వరకు(ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్)**

## నవావరణ పూజ తరగతులు

తెలుగు మరియు ఆంగ్లంలో గురూజీ గారిచే నిర్వహించ బడుతాయి.

**తేదీ: జూలై 18,19 నుండి 20 వరకు**

సమయం : గురుకుల శైలి

(అమ్మ సూచనల మేరకు గురూజీ కి సమయం దొరికినప్పుడల్లా)

**ప్రాథమిక శ్రీ విద్య తరగతులలో నమోదు చేసుకోవడానికి క్రింది లింక్‌ని ఉపయోగించండి**

https://srimeru.org/cloud/workshopregistration

# చిత్ర మాలిక











Hanumajjayanthi puja in Hyderabad by Guruji and Amma








Nitya puja by Guruji in peetham






Nitya puja by Guruji in peetham



Guruji making the first dig in land



Puja by visalamma



Soil testing being done in peetham land in Kancheepuram



# ఆణిముత్యాలు

“పూజలు మనకు పుణ్యకర్మను ఇవ్వవచ్చును కానీ
కేవలం సేవ మాత్రమే మన పాతకర్మలను దహిస్తుంది”

- శ్రీ గురు కరుణామయ

GURUVANI

SRIVIDYA LEARNING CENTRE
#27&28 Chairman Rajamanikyam Street, Karthinagar,
Near new railway station, KANCHIPURAM 2, Tamil Nadu - 631502, India.
Ph. +91 8088 25 66 32 | srimeru999@gmail.com | www.srimeru.org